


# కరపత్రం

SINCE 2014

ఆదివారం అక్టోబర్ 27 2024 | సంపుటి :0 | సంచిక : 19 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4

# స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణం..
# రూ.200 కోట్లు కేటాయించిన మేఘా



రాష్ట్రంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియలో మరో ముందడుగు పడింది.

హైదరాబాద్: రాష్ట్రంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియలో మరో ముందడుగు పడింది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి మేగా ఇంజినీరింగ్ ఇన్‌ఫ్రాస్టక్చర్స్ లిమిటెడ్ ముందుకొచ్చింది. సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో సంస్థ ఎండీ కృష్ణారెడ్డి నేతృత్వంలోని ప్రతినిధుల బృందం సంప్రదింపులు జరిపింది. మొత్తం యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణానికి కంపెనీ తమ సీఎస్ఆర్ ఫండ్స్ నుంచి రూ.200 కోట్లు కేటాయించింది. వీటితో యూనివర్సిటీ క్యాంపస్‌లో అవసరమైన భవనాలన్నింటినీ నిర్మించే బాధ్యతలను స్వీకరించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. ముఖ్యమంత్రితోపాటు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,

2 లో

## సీఎం రేవంత్‌రెడ్డి దుర్బుద్ధి..
### ఆరునెలల్లోనే బయటపడింది : ఎంపీ ఈటల



హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి మూసీ బ్యూటిఫికేషన్ చేస్తాననేది కేవలం డబ్బు సంచులు నింపుకోవడానికేనని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. ఇప్పటివరకు నిర్మించిన మురుగు శుద్ధి కేంద్రాలు(ఎస్టీపీ)లను ప్రారంభించే తెలివి సీఎంకు లేదని దుయ్యబట్టారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని టీకేఆర్ కాలనీలో మూసీ పరివాహక ప్రాంతాన్ని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి పరిశీలించారు. ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్న ఈటల.. ప్రజల దృష్టి మళ్లించేందుకే హైడ్రా, మూసీ పేరుతో కొత్త నాటకాలకు తెర లేపారన్నారు. పేదలకు అన్యాయం చేసి పెట్టుబడిదారులకు వత్తాసు పలకడం సీఎం రేవంత్ రెడ్డికే చెల్లిందని ఎద్దేవా చేశారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ నిజస్వరూపం తెలిసేందుకు ఆరేళ్లు పడితే.., రేవంత్ దుర్బుద్ధి ఆరు నెలల్లోనే బయటపడిందన్నారు. ఇష్టారీతిన వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పాలనకు మంచి రోజులు ముగిశాయన్నారు. మూసీ ప్రక్షాళనకు తాము వ్యతిరేకం కాదన్నారు. మూసీలో విషపదార్థాలు, రసాయనాలు చేరకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆరు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోయేలా ఉంది : మాజీ మంత్రి ఎర్రబెల్లి

రెండు మూడు రోజుల్లో తెలంగాణలో బాంబులు పేలుతాయన్న మంత్రి పొంగులేటి వ్యాఖ్యలపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పందించారు.



2 లో

## బెటాలియన్ కానిస్టేబుళ్ల ఆందోళన..
### చర్యలు తీసుకుంటామన్న తెలంగాణ డీజీపీ



2 లో

**బెటాలియన్ కానిస్టేబుళ్లు చేస్తున్న ఆందోళనపై తెలంగాణ డీజీపీ జితేందర్ స్పందించారు.**

హైదరాబాద్: బెటాలియన్ కానిస్టేబుళ్లు చేస్తున్న ఆందోళనపై తెలంగాణ డీజీపీ జితేందర్ స్పందించారు. క్రమక్షశిణతో కూడిన ఫోర్స్‌లో ఉంటూ ఆందోళనలు చేయడం సరికాదన్నారు. ఒకే పోలీసు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బెటాలియన్ పోలీసులు ఆందోళనకు దిగారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్: మంత్రి పొంగులేటి



హైదరాబాద్: రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్‌ను పొందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని.. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. లబ్ధిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్‌ను శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పరిశీలించారు. ఈ యాప్‌లో ఒకటి రెండు మార్పు చేర్పులను మంత్రి సూచించారు. ఆయన సూచనల మేరకు మార్పులు చేసి వచ్చే వారంలో యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "కొద్దిరోజుల్లోనే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తాం. ఇందుకు చేయాల్సిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. గ్రామీణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని యాప్‌లో తెలుగు వెర్షన్ ఉండేలా చూడాలని సూచించా. లబ్ధిదారుల ఎంపిక నుంచి ఇళ్ల కేటాయింపు వరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంతవరకు వినియోగించుకోవాలి. పేదవారికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం" అని మంత్రి తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలని ఆదేశించారు.

# హైదరాబాద్ అభివృద్ధి..
## తట్టుకోలేక విష ప్రచారం : డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్ నగరంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేని కొందరు వ్యక్తులు కావాలనే విష ప్రచారం చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మండిపడ్డారు**



హైదరాబాద్: నగరంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేని కొందరు వ్యక్తులు కావాలనే విష ప్రచారం చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మండిపడ్డారు. మూసీ నిర్వాసితులకు అద్భుతమైన జీవితాన్ని ఇవ్వాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. మూసీ నిర్వాసితులకు వారు ఉండే చోటే అద్భుతమైన టవర్స్ నిర్మించి, వారి పిల్లలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తామని భట్టి తెలిపారు. మూసీ నిర్వాసిత మహిళలతోపాటు నగరంలోని డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామన్నారు. అనంతరం నరెడ్కో నిర్వహిస్తున్న ప్రాపర్టీ షోను భట్టి విక్రమార్క సందర్శించారు. ఈ సందర్భంగా స్థిరాస్తి వ్యాపారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బ్యాంకర్లతో చర్చించి స్థిరాస్తి వ్యాపారులకు రుణాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని భట్టి హామీ ఇచ్చారు. హైడ్రాపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తూ ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఉన్న పార్కులు, చెరువులు, గుట్టలు, ప్రభుత్వ భూములను రక్షించేందుకు మాత్రమే హైడ్రా ఉందని భట్టి తెలిపారు. అనుమతి ఉన్న నిర్మాణాలకు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు.

## ఈడీ కార్యాలయానికి క్యూ కడుతున్న బాధితులు.. అమోయ్ కుమార్‌పై ఫిర్యాదులు




హైదరాబాద్: సీనియర్ ఐఏస్ అధికారి అమోయ్ కుమార్‌పై ఫిర్యాదు చేసేందుకు బాధితులు ఈడీ కార్యాలయానికి క్యూ కడుతున్నారు. వట్టినాగులపల్లిలోని శంకర్‌హిల్స్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం ఈడీ అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. ధరణి పోర్టల్‌ను అడ్డం పెట్టుకొని అక్రమాలకు పాల్పడ్డారని, 200 ఎకరాలు అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ ప్లాట్లను ఎకరాల్లోకి మార్చి అడ్డగోలు రిజిస్ట్రేషన్లు చేశారని, రాత్రికి రాత్రే పత్రాలు సృష్టించారని వాపోయారు. 40 ఏళ్లుగా పొజిషన్‌లో ఉన్నా.. పోలీసు బలగాలతో వెళ్లగొట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు."సర్వే నెంబరు 111 నుంచి 179 వరకు 460 ఎకరాల భూమి ఉంది. శంకర్‌హిల్స్‌లో సుమారు 3,300 మంది ప్లాట్ ఓనర్స్ ఉన్నారు. నిందితులు దాదాపు రూ.30వేల కోట్ల భూ కుంభకోణానికి పాల్పడ్డారు. మాకు జరిగిన అన్యాయంపై ఈడీకి ఫిర్యాదు చేశాం. ఐఏఎస్ అమోయ్ కుమార్‌తో పాటు ఇతర అధికారులు, పెద్దల పాత్రపై దర్యాప్తు జరపాలి" అని బాధితులు ఈడీ అధికారులను కోరారు.



## మాజీ మంత్రి సోదరుడు శ్రీకాంత్ గౌడ్‌కు 14 రోజుల రిమాండ్

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని రెండు పడక గదుల ఇళ్ల విక్రయం కేసులో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సోదరుడు శ్రీకాంత్ గౌడ్‌ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

2 లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక
ఆదివారం అక్టోబర్ 27 2024

# పోటీ కొత్తేమో.. పోరాటం కొత్త కాదు:
# ప్రియాంకగాంధీ వాద్రా

ఇంటర్నెట్ డెస్క్: ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి అరంగేట్రం చేసిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ వయనాడ్ ఉప ఎన్నిక పోరుకు సిద్ధమవుతున్నారు. ఇటీవలే ఈ లోక్‌సభ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. ఈనేపథ్యంలో తాజాగా వయనాడ్ నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి ఓ భావోద్వేగభరిత పోస్ట్ చేశారు. ఎన్నికల్లో పోటీ కొత్తేమో గానీ.. ప్రజల తరఫున పోరాటం తనకు కొత్తేమీ కాదని అన్నారు."కొన్ని నెలల క్రితం నేను, మా సోదరుడు రాహుల్‌తో కలిసి మండక్కై, చూరాల్‌మల వెళ్లాను. కొండచరియలు విరిగిపడటంతో ప్రకృతి సృష్టించిన బీభత్సం కారణంగా మీరు ఎదుర్కొన్న నష్టాన్ని, సర్వం కోల్పోయిన మీ ఆవేదనను కళ్లారా చూశా. పిల్లలను కోల్పోయిన తల్లులు, కుటుంబాన్ని కోల్పోయి అనాథలుగా మారిన చిన్నారులను చూశా. ఆ చీకటి రోజుల నుంచి బయటపడి నవశక్తితో మీరు ముందుకు కదిలిన తీరు స్ఫూర్తిదాయకం. నిస్సహాయ స్థితిలోనూ తోటి వారి కోసం మీరు పడిన ఆరాటం.. మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం. ఆ విషాద సమయంలో మీరు చూపించిన అచంచలమైన ధైర్య సాహసాలే.. ఈరోజు నాలో స్ఫూర్తిని నింపాయి. మీ తరఫున



పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నా""నా సోదరుడికి మీరు ఎంతో ప్రేమను, అభిమానాన్ని పంచారు. అదే ప్రేమను నాపైనా కురిపిస్తారని ఆశిస్తున్నా. చట్టసభలో మీ గళాన్ని వినిపించే అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నా. చిన్నారుల భావి భవిష్యత్తు, మహిళల శ్రేయస్సు కోసం నా శక్తికి మించి కృషి చేస్తానని మాటిస్తున్నా. ప్రజాప్రతినిధిగా పోటీ చేసే ఈ ప్రయాణం నాకు కొత్త కావొచ్చు. కానీ, ప్రజల తరఫున గళం వినిపించేందుకు చేసే పోరాటం మాత్రం కొత్త కాదు. ఈ ప్రయాణంలో మీరంతా నాకు మార్గదర్శకంగా నిలుస్తారని ఆశిస్తున్నా" అని ప్రియాంకా గాంధీ రాసుకొచ్చారు.ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్‌గాంధీ.. సీపీఐ నాయకురాలు అన్నీరాజాపై 3.6 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాహుల్ రాజీనామాతో జరుగుతోన్న ఉప ఎన్నికలో ప్రియాంకాగాంధీ కాంగ్రెస్ తరఫున పోటీకి దిగారు. కేరళలో పాలక్కాడ్, చెలక్కర అసెంబ్లీ స్థానాలతోపాటు వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నిక నవంబర్ 13న జరగనుంది. నవంబర్ 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

## 'వారి గొంతు నేనెప్పటికీ మర్చిపోలేను': సీజేఐ ఆసక్తికర వ్యాఖ్యలు

ఆకాశవాణి లో హిందీ, ఇంగ్లీష్, సంస్కృతం భాషల్లో వచ్చే వార్తలు వింటూ తాను పెరిగానని అన్నారు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ సుప్రీంకోర్టు వజ్రోత్సవాల్లో భాగంగా సీజేఐ తాజాగా ఆల్ ఇండియా రేడియోతో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈసందర్భంగా ఆకాశవాణిలో ప్రజెంటర్‌గా తన కెరీర్ తొలినాళ్లను గుర్తు చేసుకున్నారు."ఆల్ ఇండియా రేడియో తో నా అనుబంధం చాలా ఏళ్ల కిందటే మొదలైంది. అప్పట్లో మా అమ్మానాన్నలతో కలిసి ఆకాశవాణిలో వచ్చే వార్తల బులిటెన్‌లను వింటూ నా బాల్యం గడిచింది. 'ఆకాశవాణి.. ఈ రోజు వార్తలు చదువుతున్నది' అంటూ ప్రముఖ న్యూస్ ప్రజెంటర్లు దేవకీ నందన్ పాండే, పమీలా సింగ్, లోతికా రత్నం లాంటి వారు చెబుతుంటే అలా వింటూ ఉండేవాణ్ని. వారి



గొంతూ ఎప్పటికీ మర్చిపోలేను" అని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు."మా అమ్మకు శాస్త్రీయ సంగీతంలో ప్రావీణ్యం ఉంది. ఆమె ఆల్‌ఇండియా రేడియోలో కార్యక్రమాలు చేసేవారు. అలా నేను బాల్యంలో చాలాసార్లు ముంబయిలోని స్టూడియోకు వెళ్లా. 1974లో దిల్లీకి మారిన తర్వాత ఆకాశవాణికి ఆడిషన్ ఇచ్చా. 19 ఏళ్ల వయసులో న్యూస్ ప్రజెంటర్‌గా చేరా. హిందీ, ఇంగ్లీష్‌లో ప్రోగ్రామ్‌లు చేసేవాణ్ని. నా తొలి ప్రోగ్రామ్ నాకు ఇంకా గుర్తుంది. ఆ రోజుల్లో పాశ్చాత్య మ్యూజిక్ కార్యక్రమాలకు హోస్ట్‌గా వ్యవహరించా" అని ఆకాశవాణితో తనకున్న అనుబంధాన్ని సీజేఐ పంచుకున్నారు.ఈసందర్భంగా సుప్రీంకోర్టులో సాంకేతికపరమైన మార్పులు, న్యాయవ్యవస్థలో మహిళల భాగస్వామ్యం వంటి అంశాలపై జస్టిస్ చంద్రచూడ్ మాట్లాడారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తే వారు మరింత రాణిస్తారని అన్నారు.

## 'మీ లేఖ అర్థం కాలేదు'.. కేంద్రమంత్రి హిందీ లేఖకు తమిళంలో ఎంపీ రిప్లై



చెన్నై: కేంద్రం, తమిళనాడు మధ్య భాషాపరమైన వివాదం నడుస్తోన్న వేళ.. కేంద్రమంత్రి, ఎంపీ మధ్య లేఖల రూపంలో జరిగిన సంభాషణ చర్చనీయాంశంగా మారింది. కేంద్ర మంత్రి హిందీలో రాసిన లేఖకు డీఎంకే ఎంపీ పుదుకొట్టై ఎంఎం అబ్దుల్లా తమిళంలో సమాధానం ఇచ్చారు. ఆ హిందీ లేఖ తనకు ఏమాత్రం అర్థం కాలేదని అబ్దుల్లా మంత్రికి బదులిచ్చారు.రైళ్లలో ఆహారనాణ్యత, పరిశుభ్రతకు సంబంధించిన అబ్దుల్లా లేవనెత్తిన ప్రశ్నలకు కేంద్రమంత్రి రవనీత్ సింగ్ బిట్టు హిందీలో బదులిచ్చారు. ఈవిషయమై రెండు వేర్వేరు భాషల్లో ఒకరికొకరు రాసుకున్న లేఖలను ఎంపీ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. "రైల్వేశాఖ సహాయమంత్రి నుంచి వచ్చే లేఖ ఎప్పుడూ హిందీలోనే ఉంటుంది. ఆయన కార్యాలయంలో విధుల్లో ఉన్న అధికారులకు ఫోన్ చేసి.. నాకు హిందీ రాదని, లేఖను ఆంగ్లంలో పంపమని కోరాను. కానీ హిందీలోనే బదులు వచ్చింది. అయితే నేను మాత్రం ఆయన అర్థం చేసుకునేలా రిప్లై పంపాను" అని సామాజిక మాధ్యమాల వేదికగా అబ్దుల్లా వెల్లడించారు. అలాగే సమాధానం ఇప్పటినుంచైనా ఆంగ్లంలో ఉండేలా చూడాలని కోరారు. గతంలో హిందీ భాష గురించి అమిత్ షా మాట్లాడుతూ.. "హిందీ-గుజరాతీ, హిందీ-తమిళం, హిందీ-మరాఠీల మధ్య పోటీ ఉందంటూ కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారు. దేశంలో ఏ భాషకూ హిందీ పోటీ కాదు. దేశంలోని భాషలన్నింటికీ ఇది మిత్ర భాష. కేవలం హిందీ భాష అభివృద్ధి చెందినప్పుడే దేశంలోని ప్రాంతీయ భాషలన్నీ పరస్పరం వర్ధిల్లుతాయి. భాషలన్నీ పరస్పరం సహకరించుకుంటే తప్ప మన సొంత భాషలో దేశం నడవాలనే స్వప్నాన్ని సాకారం చేసుకోలేమన్నారు" అని వ్యాఖ్యనించిన సంగతి తెలిసిందే.

## జైల్లో రహస్య టన్నెల్.. సినీ ఫక్కీలో పారిపోయిన ఖైదీలు..!

మాస్కో: సినీ ఫక్కీలో కొందరు ఖైదీలు జైలు నుంచి పరారయ్యారు. ఒక రహస్య టన్నెల్ ( నుంచి వారు తప్పించుకున్నారు. రష్యా రాజధాని మాస్కోకు 300కి.మీ. దూరంలో ఉన్న లిపెట్స్క్ ప్రాంతంలో ఈ ఘటన వెలుగుచూసింది.సాధారణ తనిఖీల్లో భాగంగా అధికారులు జైలులో అండర్‌గ్రౌండ్ టన్నెల్‌ను గుర్తించారు. దాంతో వెంటనే ఆ జైల్లో ఎంతమంది శిక్ష అనుభవిస్తున్నారో లెక్కతీశారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఆరుగురు ఖైదీలు పారిపోయినట్లు గుర్తించామని తెలిపారు. దాంతో పోలీసులు వారికోసం గాలింపు ముమ్మరం చేశారు. రష్యాలో నేరాలకు పాల్పడిన వారిపై త్వరితంగా విచారణ జరిపి జైళ్లకు పంపిస్తారు. అయితే రెండేళ్ల క్రితం ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలైన దగ్గరి నుంచి ఆ సంఖ్య తగ్గుతూ వస్తోంది. యుద్ధరంగంలో ఉక్రెయిన్‌తో పోరాడేందుకు రష్యా సైన్యం వారిని నియమించడమే అందుకు కారణం. ఇదిలా ఉంటే.. రష్యాలో జైళ్ల నుంచి ఖైదీలు తప్పించుకోవడం చాలా అరుదు. ఒకవేళ వారు పారిపోయినా రోజుల్లో పట్టుబడతారని తెలుస్తోంది.


## జైల్లో లారెన్స్ బిష్ణోయ్ ఇంటర్వ్యూ.. ఇద్దరు డీఎస్పీలు, మరో ఏడుగురు పోలీసులపై వేటు

బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌పై బెదిరింపులు, మహారాష్ట్ర రాజకీయ నేత బాబా సిద్దిఖీ హత్య వంటి కారణాలతో దేశవ్యాప్తంగా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరు మారుమోగుతోంది. అయితే అతడికి సంబంధించిన వ్యవహారంలో ఇద్దరు డీఎస్పీలు సహా ఏడుగురు పోలీసులు సస్పెండ్ అయ్యారు. అతడు కస్టడీలో ఉన్న సమయంలో టీవీ ఇంటర్వ్యూకు అనుమతించినందుకు అక్కడి అధికారులపై పంజాబ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. 2023 మార్చిలో ఒక టీవీ ఛానల్‌లో లారెన్స్‌కు సబంధించిన రెండు ఇంటర్వ్యూలు ప్రసారం అయ్యాయి. ఈ వ్యవహారంపై పంజాబ్ - హరియాణా కోర్టు సిట్‌ను ఏర్పాటుచేసింది. పంజాబ్‌లోని జైలు నుంచి వీడియో కాల్ ద్వారా ఒక ఇంటర్వ్యూ ఇచ్చాడని సిట్ గుర్తించింది. పంజాబ్ సింగర్ సిద్ధూ మూసేవాలా హత్య నేపథ్యంలో ఇది ప్రసారమైంది. దాంతో గ్యాంగ్‌స్టర్‌తో పోలీసులు చేతులు కలిపారంటూ అప్పట్లో మూసేవాలా తండ్రి ఆరోపించారు. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ కొన్నేళ్లుగా జైల్లోనే ఉంటున్నాడు. బ్యారక్‌ల్లోకి అక్రమంగా వచ్చే సెల్‌ఫోన్ల ద్వారా అనుచరులతో నిరంతరం టచ్‌లో



ఉంటూ హత్యలకు ప్రణాళికలు రచిస్తున్నాడనే ఆరోపణలున్నాయి. సిద్ధూ మూసేవాలా, బాబా సిద్ధిఖీపై దాడులు ఈవిధంగానే చేసినట్లు పోలీసులు పేర్కొంటున్నారు. ఇదిలాఉంటే.. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య విషయం గురించి మాట్లాడుతూ.. కెనడియన్లకు సంబంధించిన సమాచారాన్ని భారత దౌత్యవేత్తలు సేకరించారని, వాటిని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు అందజేశారని ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే.

## 'ఆపరేషన్ ఒపేరా'ను గుర్తు చేసిన ఇజ్రాయెల్ వైమానిక దాడి



హెజ్‌బొల్లా చీఫ్ నస్రల్లాను ఇజ్రాయెల్ అంతం చేయడంతో కోపంతో రగిలిపోయిన ఇరాన్ ఇటీవల ఆ దేశంపై క్షిపణి దాడులు చేసింది. దానికి ప్రతీకారంగా తాజాగా ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఇరాన్ సైనిక స్థావరాలు, క్షిపణి తయారీ కేంద్రాలే లక్ష్యంగా విరుచుకుపడింది. అయితే, ఈ దాడులు 1981నాటి 'ఆపరేషన్ ఒపేరా'ను గుర్తు చేస్తున్నాయి.అప్పట్లో అంత సాంకేతికత లేనప్పటికీ ఇరాన్‌లోని లక్ష్యాలను ఇజ్రాయెల్ సైన్యం అత్యంత కచ్చితత్వంతో ఛేదించింది. సుమారు 2000 కి.మీ దూరంలోని న్యూక్లియర్ రియాక్టర్‌ను శత్రుదేశాల కళ్లుగప్పి ధ్వంసం చేసింది. 1981, జూన్ 7 సాయంత్రం 4 గంటలకు 'ఆపరేషన్ ఒపేరా' ప్రారంభమైంది. ఎట్జియాన్ విమానాశ్రయం నుంచి 14 ఫైటర్‌జట్‌లు టేకాఫ్ అయ్యాయి. సాయంత్రం 5.30 ప్రాంతంలో ఇరాక్‌లోని ఒసిరాక్ న్యూక్లియర్ రియాక్టన్‌ను ధ్వంసం చేశాయి. ఎదురుదాడిని తప్పించుకొని చాకచక్యంగా తిరిగి వచ్చేశాయి. అప్పట్లో ఇజ్రాయెల్ ఎఫ్-16ఏ యుద్ధవిమానాలను వినియోగించింది. వీటికి ఎస్కార్ట్‌గా ఎఫ్-15ఏ జెట్‌లు ఉండేవి. వీటిలో కొన్ని మార్పులు చేసి ఎఫ్-15, ఎఫ్-16 జెట్లను ఇజ్రాయెల్ ఇప్పటికీ వినియోగిస్తోంది.తాజా దాడిలోనూ ఇజ్రాయెల్ ఎఫ్-35 జెట్‌లను వినియోగించినట్లు తెలుస్తోంది. శత్రుదేశం రాడార్లకు దొరక్కుండా. ఆ మార్గంలో ఉన్న ఇతర దేశాలను దాటుకొని ఇజ్రాయెల్ ఆపరేషన్ చేపట్టింది. ఈ దాడిలో ఇద్దరు సైనికులు ప్రాణాలు కోల్పోయినట్లు ఇరాన్ వెల్లడించింది. ఇజ్రాయెల్ ఏ క్షణమైనా దాడి చేస్తుందని ఇరాన్‌కు ముందే తెలుసు. సాంకేతికంగా ఇరుదేశాలూ పటిష్ఠ స్థితిలోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో 'ఆపరేషన్ ఒపేరా'ను గుర్తు చేసేలా శత్రుస్థావరాలను ధ్వంసం చేసి.. ఇజ్రాయెల్ దళాలు సురక్షితంగా స్వదేశానికి చేరుకోవడం గమనార్హం.

## స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణం.. రూ.200 కోట్లు కేటాయించిన మేఘా

మొదటిపేజీ తరువాయి
కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

హైదరాబాద్ శివారు కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట సమీపంలో 57 ఎకరాల విస్తీర్ణంలో యూనివర్సిటీ నిర్మాణానికి ఆగస్టులోనే సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా భూమి పూజ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్కడ అధునాతన బోధన సదుపాయాలతోపాటు విద్యార్థులకు అన్ని వసతులు ఉండేలా క్యాంపస్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. సీఎస్ఆర్ నిధులతో క్యాంపస్ నిర్మాణానికి మేఘా కంపెనీ ముందుకు రావడం పట్ల ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. ఆ ప్రాంగణంలో అకడమిక్ బిల్డింగ్, వర్క్‌షాపులు, హాస్టల్ బిల్డింగ్ వంటివి నిర్మిస్తామని కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి వెల్లడించారు.ఇప్పటికే ఆర్కిటెక్ట్ నిపుణులతో తయారు చేయించిన యూనివర్సిటీ భవన నిర్మాణ నమూనాలు, డిజైన్లను ఈ సమావేశంలో ప్రదర్శించారు. వారం రోజుల్లోగా భవన డిజైన్లకు తుది రూపు ఇవ్వాలని సీఎం సూచించారు. నవంబరు 8 నుంచి విశ్వవిద్యాలయం భవన నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం తరఫున అందుకు అవసరమైన పూర్తి స్థాయి సహకారం అందిస్తామని సీఎం భరోసా ఇచ్చారు.

## మాజీ మంత్రి సోదరుడు శ్రీకాంత్ గౌడ్‌కు 14 రోజుల రిమాండ్

మొదటిపేజీ తరువాయి
మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని రెండు పడక గదుల ఇళ్ల విక్రయం కేసులో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సోదరుడు శ్రీకాంత్ గౌడ్‌ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గత నెల 2న మహబూబ్‌నగర్ పట్టణం క్రిస్టియన్‌పల్లి శివారులోని ఆదర్శనగర్‌లో 523 సర్వే నంబరులో ఉన్న ప్రభుత్వ భూముల్లో అక్రమాలు జరిగాయని తహసీల్దార్ ఇచ్చిన ఫిర్యాదుతో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురిని అరెస్టు చేసి రిమాండుకు పంపించారు. ఈ కేసులో ఏ4 నిందితుడిగా ఉన్న శ్రీకాంత్ గౌడ్ పరారీలో ఉన్నారని పేర్కొన్నారు.
శ్రీకాంత్‌గౌడ్ హైదరాబాద్‌లో ఉన్నట్లు సమాచారం రావడంతో శుక్రవారం పోలీసులు అక్కడికి వెళ్లారు. ఈలోపే మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ స్వయంగా తన వాహనంలో సోదరుడిని తీసుకొచ్చి గ్రామీణ ఠాణా పోలీసులకు అప్పగించారు. దీంతో అతని వాంగ్మూలం రికార్డు చేసి అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. శనివారం శ్రీకాంత్‌గౌడ్‌ను జిల్లా ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం మహబూబ్ నగర్ జిల్లా కోర్టుకు తరలించగా.. న్యాయమూర్తి అందుబాటులో లేకపోవడంతో అచ్చంపేట న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టినట్టు వివరించారు. విచారించిన న్యాయమూర్తి శ్రీకాంత్‌గౌడ్‌కు 14 రోజుల రిమాండ్ విధించగా మహబూబ్ నగర్ జిల్లా జైలుకు తరలించారు.

## ఆరు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోయేలా ఉంది : మాజీ మంత్రి ఎర్రబెల్లి

మొదటిపేజీ తరువాయి
జనగామ: రెండు మూడు రోజుల్లో తెలంగాణలో బాంబులు పేలుతాయన్న మంత్రి పొంగులేటి వ్యాఖ్యలపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పందించారు. బాంబులు పేలేది తమ పార్టీలో కాదని.. కాంగ్రెస్ నేతలే పరస్పరం బాంబులు వేసుకుంటున్నారని విమర్శించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఆయనకు మద్దతుగా జగ్గారెడ్డి, ఇతర నాయకులు వేసే బాంబులు చాలవా అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేతలు ఒకరిపై మరొకరు చేసుకునే వ్యాఖ్యలు చూస్తుంటే.. ఆరు నెలల్లోనే ప్రభుత్వం పడిపోయేలా ఉందన్నారు. కేసీఆర్ హయాంలోనే పాలకుర్తితోపాటు అన్ని నియోజకవర్గాలు అభివృద్ధి చెందాయని చెప్పారు.
జనగామ జిల్లా పాలకుర్తి పోలీస్ స్టేషన్ ఆవరణలో వారం క్రితం పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న లకావత్ శ్రీను నాయక్ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీను మృతికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ రాజీవ్ చౌరస్తాలో నిర్వహించిన మహాధర్నాలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యలతో కలిసి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. అంతకుముందు బాధిత కుటుంబాన్ని భారాస నేతలు పరామర్శించారు. శ్రీనునాయక్ ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణమని, గిరిజనులపై దాడి చేస్తే సహించబోమని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం అందించాలని భారాస నేతలు డిమాండ్ చేశారు.

## బెటాలియన్ కానిస్టేబుళ్ల ఆందోళన..
### చర్యలు తీసుకుంటామన్న తెలంగాణ డీజీపీ

మొదటిపేజీ తరువాయి
నిరసన కార్యక్రమాల్లో కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.
ఈ నేపథ్యంలో డీజీపీ జితేందర్ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సెలవులపై పాత పద్ధతే అమలు చేస్తామని చెప్పినప్పటికీ మళ్లీ ఆందోళనలకు దిగడం సరికాదన్నారు. ఆందోళనల వెనుక ప్రభుత్వ వ్యతిరేక శక్తులు ఉన్నాయనే అనుమానం ఉందన్నారు. ఆందోళనలు చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. మన దగ్గర ఉన్న రిక్రూట్‌మెంట్ వ్యవస్థను అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని ప్రకటనలో పేర్కొన్నారు.

## ఛార్టర్డ్ విమానంలో ఆ భారతీయులను వెనక్కిపంపిన అమెరికా.. ఎందుకంటే?



అమెరికాలో అక్రమ వలసదారులను నియంత్రించాలని యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ (డీహెచ్ఎస్) ప్రయత్నిస్తుంది. ఇందులోభాగంగా తమ దేశంలో అక్రమంగా ఉంటున్న భారతీయులను వెనక్కి పంపించినట్లు డీహెచ్ఎస్ పేర్కొంది. అక్టోబరు 22న ప్రత్యేక విమానంలో వీరిని భారత్‌కు పంపినట్లు తెలిపింది. భారత ప్రభుత్వ సహకారంతోనే ఈ చర్యలు చేపట్టినట్లు అమెరికా వెల్లడించింది. 'చట్టబద్ధత లేకుండా అమెరికాలో ఉంటున్న భారతీయ పౌరులను వెనక్కి పంపాలని నిర్ణయించుకున్నాం. వలస వచ్చిన ప్రజలు స్మగ్లర్ల చేతిలో బందీలు కాకుండా ఉండేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నాం' అని డీహెచ్ఎస్ సీనియర్ అధికారి క్రిస్టీ ఎ.కనెగాల్లో పేర్కొన్నారు. గత జూన్ నెలలో ది బోర్డర్ ప్రెసిడెన్షియల్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. అమెరికా నైరుతి సరిహద్దుల్లో అనధికారిక వలసలు 55 శాతం తగ్గినట్లు డీహెచ్ఎస్ గుర్తించింది. ఈ క్రమంలోనే 2024 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 1,60,000 మంది అక్రమ వలసదారులను వెనక్కి పంపినట్లు తెలిపింది. 495కు పైగా ప్రత్యేక విమానాల్లో 145 దేశాలకు చెందిన వలసదారులను వెనక్కి పంపింది. వీరిలో భారత్‌తో పాటు కొలంబియా, ఈక్వెడార్, పెరూ, ఈజిప్ట్, మారిటానియా, సెనెగల్, ఉజ్బెకిస్థాన్, చైనా దేశాల పౌరులు ఉన్నారు. ఈ చర్యలు కఠినమైన సరిహద్దు సమస్యలను పరిష్కరించడం, అక్రమ వలసలను నియంత్రించడంతో పాటు చట్టబద్ధమైన వలసల మార్గాలను ప్రోత్సహించేందుకేనని అమెరికా వెల్లడించింది.

కరపత్రం తెలుగు దిన పత్రిక
ఆదివారం అక్టోబర్ 27 2024

## మా చెరువును మాకు ఇప్పించండి.... పోలీస్ స్టేషన్లో ముదిరాజుల ఫిర్యాదు.



**కరపత్రం గన్నేరువరం అక్టోబర్ 25**

గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ మల్లికార్జున కుంట చెరువును సమీప చీమలకుంటపల్లి ముదిరాజులు ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, మా చెరువును మాకు ఇప్పించాలని కోరుతూ గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు శనివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మల్లికార్జున కుంటలో చేపలు పెంపకం చేస్తూ ముదిరాజు కులస్తులమంతా ఉపాధి పొందుతుంటే పక్క ఊరివారు మా చెరువులో మేము చేపల పిల్లలను పెంపకానికి వదిలిన తర్వాత వారు కూడా చేప పిల్లలను వదిలినట్టు సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసుకోవడం తగ్గదని, ఇరు గ్రామాల చెరువు ఒప్పందాన్ని వారు విస్మరించి మాకు అన్యాయం చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణం స్పందించి మాకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు గూడెల్లి మల్లేశం, చొక్కల్ల కొండయ్య, బాలరాజు, ఆంజనేయులు, శ్రీనివాస్ అధిక సంఖ్యలో ముదిరాజులు పాల్గొన్నారు.

## గన్నేరువరంలో డెలివరీ బాదుడు



**కరపత్రం న్యూస్ గన్నేరువరం,**

గ్యాస్ వినియోగదారులకు ఏజెన్సీలు చిల్లులు పొడుస్తున్నారు. డెలివరీ పేరిట ఒక్కో సిలిండర్ పై రూ. 40 నుంచి 50 వరకు అదనంగా వసూలు చేస్తున్నాయి. దీంతో వినియోగదారులు నష్టపోతున్నారు. వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. జిల్లా మొత్తంలోని వినియోగదారుల జేబులకు లక్షల్లోనే చిల్లు పడుతుంది. డెలివరీ చార్జి ఇవ్వమంటే పంపిణీదారుల నుంచి దురుసుగా సమాధానం వస్తుంది. కొన్ని సందర్భాల్లో గ్యాస్ సిలిండర్ రిటర్న్ తీసుకెళ్తామని డెలివరీ బాయ్ బెదిరిస్తున్నారు. ఇప్పటికే గ్యాస్ ధరలు పెరిగి మధ్యతరగతి వారిపై భారం పడుతుండగా ఏజెన్సీలు డెలివరీ చార్జి పేరిట వాసులు చేస్తున్న మొత్తం మరింత భారంగా మారింది. రవాణా ,హమాలి ఖర్చులను ఆయిల్ కంపెనీలు ఏజెన్సీలకు చెల్లిస్తుండగా వీరు మాత్రం వినియోగదారుల ముక్కు పిండి డెలివరీ చార్జీలు వసూలు చేస్తున్నారు. ఏజెన్సీ ఇచ్చే రసీదులో 875 ఉండగా డెలివరీ బాయిలు మాత్రం రవాణా చార్జిలంటూ రూ . 930 నుంచి 960 వరకు వసూలు చేస్తున్నారు. మున్సిపల్ మండల కేంద్రపరిధిలో ఏజెన్సీకి ఐదు కిలోమీటర్ల లోపు పూర్తిగా ఉచితంగా సరఫరా చేయాలనే నిబంధన ఉంది. ఐదు కిలోమీటర్లు దాటితే రూ 10 వరకు వాసులు చేసుకోవచ్చు కానీ మండలకేంద్రంతో పాటు ఐదు కిలోమీటర్ల లోపు కూడా రూ . 40 నుంచి 50 వరకు వసూలు చేస్తూ వినియోదారుని నిలువునా దోచుకుంటున్నారు. ఇటీవల గన్నేరువరం మండల కేంద్రంలో ఓ వ్యక్తి భారత్ గ్యాస్ సిలిండర్ కోసం ఆన్లైన్లో బుక్ చేసుకొని 875 చెల్లించినప్పటికీ డెలివరీ బాయ్ మాత్రం రూ .40 రూపాయలు ఇస్తేనే సిలిండర్ ఇస్తానని లేదంటే వెనక్కి తీసుకెళ్తామన్నాడు. దీంతో చేసేదేమీ లేక అదనంగా 40 రూపాయలు వినియోదారుడు గ్యాస్ డెలివరీ బాయ్ కి చెల్లించుకున్నాడు. అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. అక్రమవసుల్ పై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గన్నేరువరం మండల ప్రజలు కోరుతున్నారు.

## గల్ఫ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు .



**కరపత్రం ప్రతినిధి,మెట్ పల్లి, అక్టోబర్ 26.**

కోరుట్ల నియోజకవర్గం మెట్పల్లి మండలం వేంపేట గ్రామానికి చెందిన మారంపల్లి సుధీర్ మూడు రోజుల క్రితం గల్ఫ్ దేశమైన బెహరాన్ లో అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకోగా శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వాడి కృష్ణారావు గ్రామంలోని మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ తొందరలోనే మృతదేహాన్ని ఇక్కడికి తెప్పిస్తామని అన్నారు ప్రభుత్వపరంగా సుధీర్ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ గోరుముంతల ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజారెడ్డి, మారంపల్లి మురళి, మారంపల్లి రమేష్, పల్లి శేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు

# కల్వకుంట్ల సంజయ్ చిల్లర రాజకీయాలు చేయొద్దు

**– కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు.**



**కరపత్రం న్యూస్ కోరుట్ల: అక్టోబర్ 25**

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్తో పాటు మొత్తం కల్వకుంట్ల కుటుంబం చేసేదంతా రాజకీయ వ్యభిచారమేనని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణరావు స్వగృహం జువ్వాడి భవన్లో ఈరోజు జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో డబ్బుకు అమ్ముడుపోయి దొంగ ఓటు వేశాడని అప్పటి ఎమ్మెల్యే మీ తండ్రి కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ను కే చంద్రశేఖర రావు పార్టీ నుంచి బహిష్కరించారు ఇది నిజం కదా ఇది మీరు చేసిన రాజకీయ వ్యభిచారం కాదా గతంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభకు ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ టిడిపి కమ్యూనిస్టుబిఎస్పీ పార్టీలకు చెందిన శాసనసభ్యులను పార్టీ పి రాయింపుల ద్వారా మీ పార్టీలో చేర్చుకుని రాజకీయ వ్యభిచారానికి పాల్పడ్డారా లేదా అని అన్నారు హత్య రాజకీయాలకు పాల్పడింది టిఆర్ఎస్ నాయకులేనని ఇందుకు నిదర్శనంగా గతంలో కోరుట్ల పట్టణంలో కౌన్సిలర్ గా ఉన్న కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ పై హత్యా ప్రయత్నం చేసింది మీప్రభుత్వం హయాంలో కాదాగతం లో మంథని ప్రాంతానికి చెందినఇరువురు భార్యాభర్తలైన హైకోర్టు న్యాయవాదులను పట్టపగలు నడి రోడ్డుపై దారుణంగా హత్య చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో కాదా అని కృష్ణారావు నిలదీశారు హత్యా రాజకీయాలు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి రాజకీయ వ్యభిచారానికి పాల్పడింది కల్వకుంట్ల కుటుంబం అని అన్నారు ఆనాడు జీవన్ రెడ్డి తో పాటు మేమంతా కూడా కాంగ్రెస్ పార్టీ జెండా చేతపట్టి అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం మూసివేసిన చక్కెర ఫ్యాక్టరీ కోసం రైతులకు మద్దతు ధర చెల్లించడం కోసం రుణ మాఫీ కోసం పోరాటం చేషమని అన్నారుకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంతకుముందు శాసనసభ ఎన్నికల మేనిఫెస్టోలో ఏ అంశాలనైతే ప్రకటించారో ఇప్పుడు ఆ హామీలను అమలు చేస్తున్నాం అని అన్నారు కల్వకుంట్ల సంజయ్ ఇప్పటికైనా మీ తండ్రిని కేసీఆర్ ఎందుకు పార్టీ నుంచిబహిష్కరించరోజగిత్యాల జిల్లా ప్రజలకు చెప్పే ధైర్యం ఉందా అని సూటిగా ప్రశ్నించారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుఆడెపు మధు అంతడుపుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## డ్రగ్స్ వల్ల జీవితాలు రోడ్డున పడతాయి ఎండపల్లి ఎంఈఓ రామచంద్రం

**కరపత్రం : ఎండపల్లి అక్టోబర్ 26**




డ్రగ్స్ అలవాటు పడిన వారు మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యుల జీవితాలు సైతం రోడ్డున పడతాయని ఎండపల్లి మండల విద్యాధికారి రామచంద్రం అన్నారు. విద్యార్థులు జీవితంలో ఎదిగి మంచి కుటుంబంతో సంతోషంగా బతకాలని అన్నారు. క్రీడాకారులను, ఉన్నతాధికారులను ఆదర్శంగా తీసుకుని వారిలాగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని , మత్తు పదార్థాల్లో కాదు అసలైన కిక్కు ఉన్నత శిఖరాలు అధిరోహించడంలో ఉంటుందన్నారు.జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై తయారుచేసిన పోస్టర్ విడుదల చేస్తూ విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలలపై అవగాహన కల్పించారు.డ్రగ్స్ నిర్మూలనకు మండలం లోని ప్రతి పాఠశాలలో ప్రహరీ కబుర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు శనిగరపు రవి మాట్లాడుతూ: ప్రతి ఒక్క విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్ గా పని చేయాలని, స్థానికంగా ఎవరైనా డ్రగ్స్ ఉపయోగిస్తే వెంటనే 1908 కి కాల్ చేసి యాంటీ నార్కోటిక్ బ్యూరో కి సహకరించాలని విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మునీందర్, రాజ్యలక్ష్మి ,నరసింహ చారి, శ్రీనివాస్ రెడ్డి ,శ్రీనివాస్ , వెంకటేశ్వర్లు,శారద, సరస్వతి, ప్రసన్న దీపిక, భూమేష్, ప్రవీణ్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులను కలిసిన ఎమ్మెల్యే

**– వ్యాపారస్తుల గల్లపెట్టె నిండాలన్నదే నా ఆకాంక్ష**
**– వ్యాపారస్తుల అభివృద్ధికి తోడ్పాటునందిస్తా-ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**

**కరపత్రం రామగుండం అక్టోబర్, 26:**



రామగుండం కార్పొరేషన్ లోని గోదావరిఖని,లక్ష్మీ నగర్ పురవీధుల్లో నెలకొని ఉన్న వ్యాపార సముదాయాల్లోని వ్యాపారస్తులను శనివారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే. వ్యాపార సముదాయాల్లో పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని ఏవైనా సమస్యలు ఉంటే నాకు నేరుగా తెలియజేయలని నా శాయశక్తులా వ్యాపారస్తుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఎవరు అధర్య పడద్దని గౌరవ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ వ్యాపారస్తులతో ముచ్చటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఫ్లోర్ లీడర్లు ఆయా విభాగాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన కార్మికులను పరామర్శించిన ఎమ్మెల్యే



**కరపత్రం రామగుండం అక్టోబర్,26:**

బ్రాహ్మణపల్లి కు చెందిన రోజువారీ కూలిల వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో ట్రాక్టర్లో ఉన్నవారికి తీవ్ర గాయాలు కాగా వాళ్లను హుటాహుటిన చికిత్స నిమిత్తం గోదావరిఖని లోని మమతా హాస్పటల్లో జాయిన్ చేయగా అట్టి విషయం తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మమతా హాస్పిటల్ చేరుకొని గాయపడిన వారిని పరామర్శించి. వీరికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అక్కడ ఉన్నటువంటి వైద్యులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు వివిధ విభాగాలు అధ్యక్షులు తదితరులు ఉన్నారు

## డ్రగ్స్ వల్ల జీవితాలు రోడ్డున పడతాయి ఎండపల్లి ఎంఈఓ రామచంద్రం




**కరపత్రం : ఎండపల్లి అక్టోబర్ 26**

డ్రగ్స్ అలవాటు పడిన వారు మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యుల జీవితాలు సైతం రోడ్డున పడతాయని ఎండపల్లి మండల విద్యాధికారి రామచంద్రం అన్నారు. విద్యార్థులు జీవితంలో ఎదిగి మంచి కుటుంబంతో సంతోషంగా బతకాలని అన్నారు. క్రీడాకారులను, ఉన్నతాధికారులను ఆదర్శంగా తీసుకుని వారిలాగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని , మత్తు పదార్థాల్లో కాదు అసలైన కిక్కు ఉన్నత శిఖరాలు అధిరోహించడంలో ఉంటుందన్నారు.జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై తయారుచేసిన పోస్టర్ విడుదల చేస్తూ విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలలపై అవగాహన కల్పించారు.డ్రగ్స్ నిర్మూలనకు మండలం లోని ప్రతి పాఠశాలలో ప్రహరీ కబుర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు శనిగరపు రవి మాట్లాడుతూ: ప్రతి ఒక్క విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్ గా పని చేయాలని, స్థానికంగా ఎవరైనా డ్రగ్స్ ఉపయోగిస్తే వెంటనే 1908 కి కాల్ చేసి యాంటీ నార్కోటిక్ బ్యూరో కి సహకరించాలని విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మునీందర్, రాజ్యలక్ష్మి ,నరసింహ చారి, శ్రీనివాస్ రెడ్డి ,శ్రీనివాస్ , వెంకటేశ్వర్లు,శారద, సరస్వతి, ప్రసన్న దీపిక, భూమేష్, ప్రవీణ్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## దీపావళి భారీ తగ్గింపు ధరలతో ఎలక్ట్రానిక్స్ వస్తువులు అమ్మకాలు

**కరపత్రం నిజాంపేట్ ప్రతినిధి**




నిజాంపేట మండల కేంద్రంగా మారుతి కమ్యూనికేషన్ వారు దీపావళి కానుకగా భారీ డిస్కౌంట్ ఆఫర్ తో వస్తువులు ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు ప్రొప్రేటర్ సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రం లో శనివారం రోజున వారు విలేకరులతో మాట్లాడుతూ దీపావళి ధమాకా ఆఫర్ తో పాత వస్తువులు ఇచ్చి కొత్త వస్తువులకు భారీ తగ్గింపుతో కొనుగోలు చేయవచ్చని తెలిపారు. పాత టీవీ ఇచ్చి కొత్త 32 ఇంచుల టీవీ కి కేవలం 9,9 99=00 తీసు కోవాలని తెలిపారు. పాత మిక్స్ పాత కుక్కర్ ఇచ్చి కొత్త వస్తువులకు భారీ తగ్గింపు ధరలతో ఇవ్వబడుతుందని పేర్కొన్నారు.ఈ యొక్క అవకాశాన్ని నిజాంపేట పట్టణ ప్రజలు, అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సతీష్,శ్రీనివాస్, శ్రీకాంత్,సంజయ్, వినోద్, సురేష్, శశివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలోకి చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు


**కరపత్రం నిజాంపేట్ ప్రతినిది**



నిజాంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు గరుగుల సుధాకర్, కోమ్మట అమర్, కొమ్మట ఎల్లం పంజా కుమార్ శనివారం రోజున చల్మేటి నరేందర్ ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు చేతుల మీదుగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశానికి చేస్తున్న సేవల కు ఆకర్షితులై పార్టీలోకి రావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ఉపాధ్యక్షులు సిద్దరాంరెడ్డి, బూత్ అధ్యక్షులు జాల పోచయ్య, బాబు, అబ్దుల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిరంజీవి తొలి రంగస్థల నాటకానికి 50 ఏళ్లు..

## నాటి విశేషాలు పంచుకుంటూ మెగాస్టార్ పోస్ట్




“చిరంజీవి రంగస్థలం”.. నరసాపూర్ YNM కాలేజీలో వేసిన ‘రాజీనామా’ నాటకంను గుర్తుచేసుకున్నారు మెగాస్టార్ చిరు. లేటెస్ట్ గా తన ఇంస్టాగ్రామ్?లో కెరీర్?లో వేసిన తొలి నాటకంను గుర్తుచేసుకుంటూ పోస్ట్ చేశారు.

“ ‘రంగస్థలం’ మీద తొలి నాటకం.. YNM కాలేజీలో వేసిన ‘రాజీనామా’ ! కోన గోవింద రావు గారి రచించిన రాజీనామా’ నాటకంతో నటుడిగా తొలి గుర్తింపు. అందుకు బెస్ట్ యాక్టర్?గా గుర్తింపు పొందడం.. జీవితానికి ఎనలేని ప్రోత్సాహం..ఈ (1974 -2024) కాలం.. నా 50 సంవత్సరాల నట ప్రస్థానం..ఎనలేని ఆనందం” అంటూ చిరు తన ప్రయాణాన్ని గుర్తుచేసుకున్నారు.


‘కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు- మహా పురుష లవుతారు’ అన్నాడొక సినీకవి. పట్టుదల, విశ్వాసం, క్రమశిక్షణ, ఓర్పు, కృషి మనిషిని అత్యున్నతంగా నిలబెడతాయి. ఈ మాటల ఆచరణకు ఎవరెస్టు శిఖరం లాంటి నిలువెత్తు సంతకం చిరంజీవి. అటు నట జీవితానికి, ఇటు సమాజ సేవకు తన నిబద్ధతను కనబరుస్తూ సమసమాజ కాంక్షిగా పరిశ్రమిస్తూ నేడు పద్మవిభూషణ్ వరకు ప్రయాణం ఎందరికో ఆదర్శం.

చిన్నతనం నుంచే యాక్టర్ కావాలనే ఆశలను రంగస్థలంపై రంగరించి చూపాడు. మనసులో నాటుకున్న యాక్టింగ్ ఆసక్తి డిగ్రీ పూర్తి కాగానే ఆయన్ని మద్రాస్ ఫిల్మ్ ఇన్ స్టిట్యూట్ లో జాయిన్ అయ్యేలా చేసింది.

పునాదిరాళ్లతో గట్టి నటనా పునాదులు వేసుకొని చిన్నా, పెద్దా అనకుండా ప్రతిపాత్రను ప్రాణంపెట్టి పోషించడమే అతని కౌశలంగా మార్చుకున్నాడు. ఆయన నటిస్తుంటే కైలాసం నుంచి శంకరుడే వచ్చి ఈ కొణిదెల శంకరుడుగా నటిస్తున్నడా! అనిపిస్తుంది. తెరమీద భావాలు పండించడం చూస్తే నవరసాలు ఆయన్ని కైవశం చేసుకున్నాయా అనిపిస్తుంది. శాస్త్రీయ నృత్యం నేర్చుకోకుండానే చేసిన డాన్స్ చూసేవారి మదిని మరిపించక మానవు. శరీరంలో ఎముకలున్నాయా! అన్నట్లుగా ఫ్లెక్సిబుల్ గా ఏ స్టెప్ నైనా అలవోకగా చేసెయ్యగల దిట్ట.

ఇక తాజాగా తొలి నాటకం వేసిన సందర్భంగా తీసుకున్న ఫొటోని చిరంజీవి ఇన్ స్టాలో పోస్ట్ చేయడంతో మెగా అభిమానులకు చాలా స్పెషల్ అనిపిస్తోంది. అప్పటికీ ఇప్పటికీ చిరు ఎంత మారిపోయారో (స్టైల్ లో, ఆ లుక్ లో) అని ఫ్యాన్స్ ఖుషి అవుతున్నారు. ప్రస్తుతం చిరంజీవి ‘విశ్వంభర’ అనే సోషియో ఫాంటసీ మూవీలో నటిస్తున్నారు.

# కొత్త జానర్.. సరికొత్త ప్రపంచం




‘పుష్ప 2’తో డిసెంబరు బరిలో ప్రేక్షకులకు వినోదాలు పంచనున్నారు కథానాయకుడు అల్లు అర్జున్. దీని తర్వాత ఆయన దర్శకుడు త్రివిక్రమ్‌తో ఓ సినిమా చేయనున్న సంగతి తెలిసిందే. ఇప్పుడీ ప్రాజెక్ట్‌కు సంబంధించి నిర్మాత సూర్యదేవర నాగవంశీ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ చిత్ర స్క్రిప్ట్ పనులు ముగింపుకొచ్చాయని.. జనవరిలో ఓ ప్రత్యేక ప్రోమోతో సినిమాని ప్రకటిస్తామని.. మార్చి నుంచి చిత్రీకరణ ప్రారంభిస్తామని వెల్లడించారు. ఇప్పటి వరకు రాజమౌళి ఎన్నో గొప్ప చిత్రాలు చేశారని.. ఆయన కూడా ముట్టుకోని ఓ కొత్త జానర్‌లో ఈ చిత్రముంటుందని.. దీనికోసం ఇంత వరకు ఎవరూ చూడని ఓ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు నాగవంశీ. ‘జులాయి’, ‘సన్నాఫ్ సత్యమూర్తి’, ‘అల.. వైకుంఠపురములో’ విజయాల తర్వాత అల్లు అర్జున్ - త్రివిక్రమ్‌ల కాంబో నుంచి వస్తున్న నాలుగో సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి.

# కిశోర్ కుమార్ బయోపిక్‌లో ఆమిర్?



‘లాల్‌సింగ్ చద్దా’ పరాజయం తర్వాత సినిమాల ఎంపికలో ఆచితూచి అడుగులేస్తున్నారు బాలీవుడ్ అగ్రకథానాయకుడు ఆమిర్ ఖాన్. ప్రస్తుతం ‘సితారే జమీన్ పర్’తో బిజీగా ఉన్న ఆయన ఇప్పుడు మరో ప్రాజెక్టుకు పచ్చజెండా ఊపినట్లు తెలుస్తోంది. దివంగత గాయకుడు, నటుడు కిశోర్ కుమార్ బయోపిక్ రానున్నట్లు వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పుడీ చిత్రంలో ఆమిర్ నటిస్తున్నట్లు సమాచారం. “కిశోర్ కుమార్ బయోపిక్‌గా రాబోతున్న ఈ ప్రాజెక్టు దర్శకుడు అనురాగ్ బసు, నిర్మాత భూషణ్ కుమార్‌లకు చాలా ప్రత్యేకం. కొన్ని రోజులుగా వీరిద్దరితో ఈ చిత్రం గురించి ఆమిర్ ఖాన్ చర్చలు జరుపుతున్నారు. ఆమిర్ సైతం ఇందులో నటించడానికి ఉత్సాహంగా ఉన్నారు. త్వరలో పూర్తి వివరాల్ని అధికారికంగా ప్రకటించనున్నార”ని ఆమిర్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.


# నవ్వులు పంచే ఓ ప్రేమకథ



కథానాయకుడిగా, ప్రతినాయకుడిగా భిన్నమైన పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తుంటారు విలక్షణ నటుడు ఆర్.మాధవన్. ఇప్పుడాయన ఓ ప్రేమకథా చిత్రంలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో ఫాతిమా సనా షేక్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. “ధర్మాటిక్ ఎంటర్ టైన్‌మెంట్ నిర్మిస్తున్న చిత్రమిది. ఓ యువకుడు, వృద్ధుడి మధ్య జరిగే చమత్కారమైన ప్రేమకథగా దీన్ని రూపొందిస్తున్నారు. ఇప్పటి వరకూ తెరపైకి రాని ఈ కథలో మాధవన్ సరసన ఫాతిమా నటిస్తోంది. ఇందులో వీరిద్దరి ప్రేమప్రయాణం నవ్వులు పంచేలా ఉంటుంది. ఈ సినిమా చిత్రీకరణను వచ్చే నెల మొదటి వారంలో ప్రారంభించనున్నారు. త్వరలో ఈ ప్రాజెక్టును అధికారికంగా ప్రకటించడానికి సన్నాహాలు చేస్తున్నార”ని మాధవన్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.

# ఆ విషయంలో ఒత్తిడి లేదు..

## కాస్మోటిక్ సర్జరీలపై కృతి కామెంట్స్



హీరోయిన్‌గా అలరిస్తూనే నిర్మాతగానూ విజయం సాధించారు నటి కృతి సనన్ ‘దో పత్తి’ అనే చిత్రాన్ని నిర్మించి నిర్మాతగా తొలి హిట్‌ను అందుకున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. హీరోయిన్స్ కాస్మోటిక్ సర్జరీలు చేయించుకోవడంపై తన అభిప్రాయాన్ని తెలియజేశారు.‘మహిళలు ఎప్పుడూ అందంగా కనిపించాలని వారిపై ఒత్తిడి తీసుకురాకూడదు. అందంగా కనిపించడం కోసం శరీరభాగాలకు సర్జరీలు చేయించుకొనే వారి విషయంలో నేను తీర్పు ఇవ్వలేను. అది పూర్తిగా వారి సొంత నిర్ణయం. శరీరంలో ఒక భాగంలో మార్పు వచ్చినంతమాత్రాన అందంగా కనిపిస్తామన్న నమ్మకం మీకు ఉంటే ఏమైనా చేయించుకోవచ్చు. మీరు తీసుకున్న నిర్ణయం వల్ల వచ్చే సమస్యలను కూడా మీరే ఎదుర్కోవాల్సి ఉంటుంది. మీ జీవితం, మీ ముఖం, నేను అలాంటి విషయాల్లో సలహాలు ఇవ్వను. నేను అందం విషయంలో ఎప్పుడూ ఒత్తిడికి గురికాలేదు. మానసికంగా ఆనందంగా ఉంటే అదే మన ముఖంలో కనిపిస్తుంది. అందుకే ఎప్పుడూ ప్రశాంతంగా ఉండడానికి ప్రయత్నిస్తా. నేను తీసుకునే ఫొటోలకు కూడా ఫిల్టర్లు ఉపయోగించను’ అని చెప్పారు.కృతి సనన్ ప్రధాన పాత్రలో నటించి నిర్మించిన ‘దో పత్తి’ తాజాగా నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలై మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో కృతి ద్విపాత్రాభినయంలో కనిపించారు. శశాంక చతుర్వేది దర్శకత్వం వహించారు. కవలలైన అక్కా చెల్లెళ్ల గురించిన రహస్యాలను వెలికితీసే పోలీసు అధికారి పాత్రలో కాజోల్ నటించారు. ‘బ్లూ బటర్ ఫ్లై ఫిల్మ్స్’ పతాకంపై కృతి నిర్మించిన తొలి చిత్రమిది. షహీర్‌షేక్, తన్వీ అజ్మీ, బ్రిజేంద్ర కాలా కీలకపాత్రలు పోషించారు.

# నిజాన్ని భయపెట్టొచ్చు.. ఓడించలేము



గోద్రా రైలు దుర్ఘటన అనుకోకుండా జరిగింది కాదని, దాని వెనక ప్రపంచానికి తెలియని ఎన్నో రహస్యాలున్నాయని అంటున్నాడు బాలీవుడ్ కథానాయకుడు విక్రాంత్ మాస్సే. మరి ఆ రహస్యాలేంటో తెలుసుకోవాలంటే ‘ది సబర్మతీ రిపోర్ట్’ చూడాల్సిందే. ఆయన, రాశీ ఖన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. రంజన్ చందేల్ తెరకెక్కిస్తున్నారు. రిధి డోగ్రా కీలక పాత్ర పోషిస్తుంది. తాజాగా ఈ సినిమా టీజర్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. “దేశ చరిత్రను మార్చిన సంఘటన.. భవిష్యత్తును మార్చిన పరిణామాలు. సత్యాన్ని గగ్గోలు పెట్టిస్తూ భయపెట్టొచ్చు. కానీ.. ఓడించలేము” అని వ్యాఖ్యల్ని జోడించింది. ఇందులో నిజాల్ని బయటపెట్టేందుకు ప్రయత్నిస్తున్న పాత్రికేయులుగా రాశి, విక్రాంత్ కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. 2002 ఫిబ్రవరి 27న జరిగిన ఈ ఘటనలో 59 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దహన కాండ ఆధారంగానే దీన్ని తీర్చిదిద్దుతున్నారు. శోభా కపూర్, ఏక్తా కపూర్ నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే నెల 15న విడుదల కానుంది.